# ఉప్పల్‌లో గులాబీ జోష్..

- బీఆర్ఎస్ అభ్యర్థి బండారికి జననీరాజనం..
- పట్టు కోసం ప్రతిపక్షాల పాకులాట..
- బీఆర్ఎస్‌లో చేరికల జోరు... ప్రతిపక్షాల బేజారు...



హబ్సిగూడలో బీఆర్ఎస్‌లో చేరికల సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి(ఫైల్)

ఉప్పల్, అక్టోబర్ 24 : కారు ప్రచార స్పీడుతో దూసుకుపోతుంది. బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రచారంలో నియోజకవర్గాన్ని చుట్టేశారు. ప్రచార రథాలు, ఆత్మీయ సమ్మేళనాలు, పలు పార్టీల నుంచి నేతల చేరికలతో పార్టీకి బలం చేకూరుతుంది. ఉప్పల్ నియోజకవర్గంలో ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థి పది డివిజన్లలో ఆత్మీయ సమ్మేళనాలు పూర్తిచేశారు. డివిజన్ల వారీగా సమన్వయంతో గ్రూపులు లేకుండా ఏకతాటిపై సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నేతలు, కార్యకర్తలు ముందుకువచ్చి పనిచేస్తున్నారు. దీనితో గులాబీ పార్టీలో జోష్‌ను పెంచింది. అదేవిధంగా వివిధ వర్గాలు, కులాలు, సంఘాల ప్రతినిధులు కలిసి బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. రాజకీయ అనుభవం, కుటుంభ బలగం, సామాజిక సేవా ప్రతి నిధులు, అభ్యర్థి సోదరుడు మాజీ ఎమ్మెల్యేగా ఉండటం బీఆర్ఎస్ పార్టీకి బలం చేకూరుస్తుంది. సేవాభావంతో ఎంతోమందికి అండగా నిలిచిన పార్టీ అభ్యర్థికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుంది. గులాబీపార్టీ సైన్యంలో చేరేందుకు పలు పార్టీల నేతలు, కార్యకర్తలు ముందుకువస్తున్నారు. దీనితో గులాబీ దళంలో మరింత జోష్‌ను నింపుతుంది.

### ఖాళీ అవుతున్న కాంగ్రెస్..!

గులాబీ పార్టీ ప్రచారంలో దూసుకుపోతుండగా, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిని ప్రకటించడంతో ఆ పార్టీ నుంచి టికెట్ ఆశించిన నేతలు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డిలు కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. వీరిలో రాగిడి లక్ష్మారెడ్డి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ లో చేరారు. వీరితోపాటు చాలామంది నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరడంతో కాంగ్రెస్‌పార్టీ ఉప్పల్ నియోజకవర్గంలో ఖాళీ అవుతుంది. హబ్సిగూడలో కాలేరు జైనవీన్, ఉప్పల్‌లో పూడూరి జితేందర్‌రెడ్డి, రామంతాపూర్, చిలుకానగర్, నాచారం, మల్లాపూర్, చర్లపల్లి, కాప్రాకు చెందిన పలువురు నేతలు గులాబీ కండువాలు కప్పుకున్నారు. దీనితో కాంగ్రెస్‌కు భారీ నష్టం వాటిల్లింది.

### బీజేపీలో అసమ్మతి..సాగని ప్రచారం

ఉప్పల్ నియోజకవర్గంలో బీజేపీలో అసమ్మతి కనిపిస్తుంది. గతంలో బీజేపీ టికెట్ కోసం పలువురు దరఖాస్తులు చేసుకున్నారు. తమ నాయకుడికే టికెట్ ఇవ్వాలంటూ సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టి, ప్రచారం చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనా కమల దళంలో ప్రచారానికి నేతలు ముందుకురావడంలేదు. అయితే వీటికి కారణం, టికెట్ ఖరారుపై అధిష్టానం ఎటు తేల్చకపోవడం. వీటికి తోడు ముందుండి నడిపించే నాయకులు వర్గాలుగా తమకే టికెట్ కేటాయించాలంటూ తమ గాడ్ పాదర్‌ల ద్వారా పైరవీలు చేస్తున్నారు. దీని తో ఇప్పటివరకు ఉప్పల్‌లో బీజేపీకి ప్రచారం చేయడానికి ఎవరు ముందుకురావడంలేదు.

### టీడీపీలో అయోమయం..!

గతంలో బలంగా ఉన్న టీడీపీ పార్టీలో నాయకులు ఇతర పార్టీలలో చేరుతున్నారు. ఉప్పల్‌లో ఉన్న టీడీపీ నేతలు ఇటీవలే బీఆర్ఎస్‌లో చేరడంతో టీడీపీకి నేతల కొరత ఏర్పడనుంది. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పల్‌లో ఉండటం, టీడీపీ పోటీలో ఉంటుందా, ఉండదా అనేది ప్రశ్నర్థకంగా మారింది. గతంలో కాంగ్రెస్ తో పొత్తులో మద్దతు తెలిపిన టీడీపీకి కాంగ్రెస్ నుంచి ఎలాంటి స హకారం లభించలేదని విమర్శలు ఉన్నాయి. ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి టీడీపీ నేతలను, కార్యకర్తలను పట్టించుకోలేదని విమర్శలు వస్తున్నాయి. ఒక్కొక్కరుగా టీడీపీ నేతలు ఇతర పార్టీలలోకి వెళ్తున్నారు. దీనితో టీడీపీ ఉనికి ప్రశ్నర్థకంగా మారింది.

### బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటాం..



ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుంటాం. హబ్సిగూడ డివిజన్‌లో పార్టీని బలోపేతం చేయడంతోపాటు, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తాం. ఎన్నో ఏళ్లుగా డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నాం. గతంలో కాంగ్రెస్‌లో పనిచేసినా అక్కడ సరైన గౌరవంలేదు. ప్రజల కోసం పనిచేసే బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమంతోపాటు పార్టీనేతలకు న్యా యం జరుగుతుందనే నమ్మకంతో ముందుకు వెళ్తున్నాం.

*– కాలేరు జైనవీన్, హబ్సిగూడ డివిజన్*

### కాంగ్రెస్‌ను ఓడించడమే లక్ష్యం..



ఉప్పల్‌లో కాంగ్రెస్‌పార్టీని ఓడించడమే లక్ష్యంగా పని చేస్తాం. కాంగ్రెస్‌లో పనిచేసే వారికి విలువలేదు. పార్టీలో సరైన విలువ, న్యా యం దక్కడంలేదు. బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుంది. ఉప్పల్‌లో కాంగ్రెస్‌కు డిపాజిట్ గల్లంతు కావడం ఖాయం. బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటాం.

*– జితేందర్‌రెడ్డి, ఉప్పల్*




మల్లాపూర్ నందీశ్వర ఆలయంలో జరిగిన పూజలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, తదితరులు



మీర్‌పేట్ డివిజన్, ఇందిరానగర్‌లోని ఓంకాళేశ్వర భక్తాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన పూజల్లో కార్పొరేటర్ ప్రభుదాస్, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు

ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్, కాప్రా, మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ , చర్లపల్లి తదితర డివిజన్లలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం నిర్వహించిన శమిపూజలో ప్రజలు పాల్గొన్నారు. జమ్మిని తీసుకుని ఒకరికి ఒకరు పంచుకుంటూ పరస్పరం దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



దసరా ఉత్సవాల్లో భాగంగా జమ్మిగడ్డలోని శ్రీ విజయ దుర్గా మల్లేశ్వరి ఆలయంలో నిర్వహించిన పూజలో మల్కాజిగిరి డీసీపీ జానకి, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ రవీందర్, అర్చకులు కిరణ్‌శర్మ, సాయికృష్ణశర్మ, ఫణీప్రసాద్, ఆలయ కమిటీ సలహాదారుడు వడ్లోజు జ్యోతిర్మయాచారి, ఆలయ కమిటీ ప్రతినిధులు రంగస్వామి, శ్రీహరి, ఉపేందర్‌రెడ్డి, లత, భాగ్యలక్ష్మి, పుష్ప, అరుణ, సుజాత, కామేశ్వరి తదితరులు

## రామంతాపూర్‌లో అలయ్ బలయ్..



రామంతాపూర్ పూనం బవన్‌లో జరిగిన అలయ్ బలయ్‌లో పాల్గొన్న ముస్లిం సోదరులు

రామంతాపూర్, అక్టోబర్ 24 : దసరా పండుగను పురస్కరించుకొని రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్ననాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పూనం భవన్‌లో ముస్లిం సోదరులకు సామూహిక అన్నదానం ఏర్పాటు చేశారు. అంతకు ముందు అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంధం జ్యోత్స్న మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం తాము సామూహిక అన్నదానం నిర్వహిస్తామన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అశ్వక్, సలీం, ముజఫర్, అమిద్, ఫరిదుద్దీన్ ,హుస్సేన్ ,సోఫి, నిజమ్, సమీర్, సలార్, ఫయాజ్, జహంగీర్, నజీర్, సలీం, అశ్వక్ ఉల్లా, అర్బర్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కొప్పు నర్సింగ్‌రావు, తూటి నర్సింహ, వెంపటి శీను, శంబుసాయి, శ్రీకాంత్‌గౌడ్, మనీశ్, ఆలె రమేశ్, నందు, రవి, పలువురు పాల్గొన్నారు.

## రావణ దహనం..



రామంతాపూర్, అక్టోబర్ 24 : దసరా వేడుకల్లో భాగంగా రామంతాపూర్‌లోని ప్రధాన రహదారిలో రావణ సంహార మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ రావణాసురుడు కటౌట్ ఏర్పాటు చేసి.. బాణా సంచాను పేల్చి కటౌట్‌ను దహనం చేశారు. ఈసందర్భంగా వేలాదిమంది హాజరైన ఈ కార్యక్రమంలో బుర్రరాజేశ్వర్, బండారు వెంకట్‌రావు, కక్కిరేణి చేతన హరీశ్, నాసు సతీష్, ముత్తినేని జగదీశ్ పాటు పలువురు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడు ఆంజనేయులు కూతురుకు నగదు అందజేస్తున్న బీఎల్ఆర్ ట్రస్టు ప్రతినిధులు

రామంతాపూర్, అక్టోబర్ 24 : రామంతాపూర్ నెహ్రూనగర్ బద్ది పోచమ్మ దేవాలయం వద్ద దినసరి కూలీగా పనిచేస్తున్న ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందాడు. అంతకు ముందు అతని భార్య చనిపోయింది. ఇద్దరు ఆడ పిల్లలు అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు, బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి వెంటనే స్పందించి వారి కుటుంబానికి రూ.10 వేల నగదును మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు ద్వారా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి కూతురు బండారు లక్ష్మారెడ్డికి కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజుల, చిట్టి తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డిని మంగళవారం రామంతాపూర్ బీఆర్ఎస్ నాయకులు తిప్పని సంపత్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాగరవీందర్, తదితరులు కలిశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలకుమార్, సైదులు మేస్త్రి, మైఖేల్‌రాజు, సంతోష్, శ్రీనివాస్, పోకల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

*– రామంతాపూర్, అక్టోబర్ 24*